# అప్పగింతలు

రచన:
శ్రీమతి రూపాదేవి

"కౌసల్యా సుప్రజా రామా
పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నర శార్దూలా
కర్తవ్యం దైవ మాహ్నికం"

శ్రావ్యమైన రాగంలో మృదుమధురంగా పూజా మందిరంలోంచి దశరథరామయ్యగారి కంఠం వినవస్తోంది. అంటే పెదనాన్న పూజ ఇంకా పూర్తి కాలేదన్న మాట, అనుకుంటూ చికాకుగా సోఫాలో చతికిలబడింది శాంతి. పది గంటలు దాటవస్తున్నా ఇంకా పెదనాన్న పూజా మందిరంనుంచి బయటికి రాకపోవడంతో, చికాకుగా పచార్లు చేస్తూ మాటిమాటికి టైము చూసుకుంటూ నిట్టూర్చ సాగింది. సరిగ్గ పది గంటలకు, కాలేజ్ దగ్గర మోహన్‌ని కలుసుకుంటానని మాట ఇచ్చింది. మోహన్ ఆలోచన తనకెంత ఆనందాన్ని ఇస్తుందో, అతని సరసన తాను ఎంత సంతోషంగా వుంటుందో ఈ పెద్దనాన్నకి తెలుస్తే ఇంత ఆలస్యం చేస్తాడా పూజ. మోహన్, తాను ప్రేమించుకున్న సంగతి పరీక్షలు కాగానే పెద్దనాన్నకి చెప్పాలి. చిన్ననాటినుంచి అల్లారు ముద్దుగా పెంచిన తన కోరిక కాదనడు. తన కోరిక సమ్మతించి తనని తప్పక ఆశీర్వదిస్తాడు.

అమ్మా శాంతీ! ఇంకా ఇక్కడే వున్నావా? కాలేజికి టైము కాలేదూ? ఏంచెప్పను పెద్దనాన్న. నీతో చెప్పకుండా ఎక్కడికైనా వెళ్ళే అలవాటు నాకులేదని తెలిసికూడా పది గంటలు దాటినా పూజ ముగించి బయటికి రాకుండా ఉలుకు పలుకు లేని ఆ రాతి విగ్రహాల ముందు కూర్చుంటావు. ఇంతలా ఆరాధించే నీ కోసం ఆ దైవం ఏమిటి వరం ప్రసాదించేడు! జీవితంలో మాధుర్యం ఏమిటి నీకు రుచి చూపేడు? సుఖపడే రాత నీ నొసటని ఎందుకు విధాత రాసిపెట్టలేదు? ఎందుకు పెద్దనాన్న మూఢత్వం మూట కట్టుకొని ఇంకా ఆ పూజలు పునస్కారాలు?

శాంతి మాటలకు మధ్యలోనే అడ్డుపడి, తప్పమ్మా శాంతి తప్పు. భగవంతుడనే వాడు వుండబట్టే, ధర్మం, న్యాయం ఇంకా ఏ ఒక్క పాదాన్నో నడవబట్టే ఈ పాటిగ ఈ మానవాళి మనులుకుంటున్నాది, ఈ సోది అంతా నీకెందుకు తల్లీ, కాలేజీకి వెళ్ళు. ఇప్పటికే టైము అయిపోవస్తున్నాది. కనుచూపు మేరవరకు శాంతినిచూసి తలుపులు మూసి ఇంట్లోకి వచ్చేసాడు. దశరథరామయ్య తలంపులు శాంతి చుట్టూ ముసురుకున్నాయి. పిచ్చి పిల్ల! కన్నతల్లి ప్రేమకి నోచుకోని దురదృష్టవంతురాలు. పసి కందుగా వున్నప్పుడు తనపై పడింది. ఆ అమాయక పసి పాప బాధ్యత. దైవకృప వల్ల, తన కార్య దీక్షవల్ల పాతిక సంవత్సరాల యవ్వనవతిగా, విద్యావతిగా రూపొందింది. మితిమీరిన ముదావహంతో అతని మనస్సు ఆనంద నాట్యాలు చెయ్య సాగింది.

◆ ◆

పూజలో నిమగ్నుడైవున్న తనకి ఆపకుండా విన వస్తున్న సైకిల్ బెల్ శబ్దంతో నిశ్చలత తప్పి, మనస్సు లగ్నం కాకపోగా పూజా మందిరం నుంచి హాల్లోకి వచ్చేసాడు. శాంతీ! చూడమ్మ బయట, ఏమిటో గోల! అమ్మాయిగారు లేరండీ, కాలేజికి వెళ్ళిపోయినారు, అని చేతులు నులుపుకుంటూ నిలబడ్డ అప్పన్న మాటలకి క్షణం నిర్ఘాంత పొయ్యాడు. తనకి చెప్పకుండా బయటికి పోయే అలవాటు ఏనాడు లేని శాంతి, ఈ నాడు ఎందుకిలా చేసినట్లు? జవాబు దొరకని ప్రశ్నతో గబగబా బయటికి వచ్చి పాలోచనగా చూడసాగాడు. వీధి మలుపు తిరుగుతున్న శాంతి కళ్ళ పడింది. కానీ ఒంటరిగా కాదు. ప్రక్కనే మరొక వ్యక్తితో కలసి, భుజభుజాలు రాసుకునేంత చేరువుగా ఒకరి ప్రక్కగా ఒకరు. శీలవతి, సద్గుణవంతురాలు, సుగుణశీల, అని నమ్మిన శాంతి, తన నమ్మకాన్ని వమ్ముచేసింది. తన తల్లి జీవితంలాగానే, ఈ చిన్నారి శాంతి జీవితం యడారి కాకూడదు.

ఆలోచనలో సతమతమయ్యే మనస్సుకు పగ్గాలు వేసుకోను చేతకాక, తనలాంటి నికృష్టపు జీవిని సృష్టించిన ఆ భగవంతుడు ఎంత నిర్దయుడో అని వాపోయింది అతని మూగ మనస్సు. ఇన్నాళ్లుగా తన కడుపులో దాచుకున్న శాంతి జీవిత చరిత్ర తప్పనిసరిగా ఆమెకు తెలియ చేసే సమయం ఆసన్నమైంది. జరగబోయేది జరగక మానదు. దైవ నిర్ణయం మార్చడం సామాన్య మానవ మాత్రులకు సాధ్యమా? చెలియలి కట్ట దాటివచ్చిన గంభీర స్రవంతి గోదావరిలా, పరిపరి విధాల పోతున్న మనస్సుకు పగ్గాలు వేసుకోలేక పోయాడు. పరిస్థితి విషమిస్తున్నట్లు గ్రహించిన దశరథరామయ్య, తగిన రీతిగా పరిష్కార మార్గం ఆలోచించి, చెల్లెలి పేర వెంటనే వుత్తరం వ్రాసి స్వయంగా పోస్టుచేసి కొంతవరకు తఃశాంతి పొందాడు. ఆలోచనలో అలసిపోయిన ఆ ముసలి ప్రాణం ఆదమరచి నిద్రాదేవి వడిలో చోటు చేసుకుంది,

అలవాటు ప్రకారం పూజ ముగించుకుని బయట హాల్లో ఆనాటి దిన పత్రిక చూసుకుంటూ కూర్చున్నాడు దశరథరామయ్య.

ముస్తాబుకు తుది మెరుగులు దిద్దుకొని తృప్తిగా ఒక్కసారి అద్దంలో చూసుకొని, పుస్తకాలు పట్టుకొని కూని రాగం తీసుకొంటూ మెట్లు దిగుతూన్న కాంతితో, కాంతీ ఈ పూట కాలేజీకి వెళ్ళటం మానెయ్యమ్మా. ఈ రోజు మీ అత్తా, బావ, ఊరునించి వస్తున్నారు. అత్తా, బావా, వస్తే నేను కాలేజీ మానెయ్యడం ఎందుకు పెద్దనాన్న. కాలేజీ మానేసి ఇంట్లో కూర్చోవటం అంటే కుద్ధ బోర్ నాకు.

అదేం కాదు తల్లీ! రాజు పెళ్ళి వేగరం చేసెయ్యాలని మీ అత్త కోరిక. అసలే అంతంత మాత్రమైన ఆమె ఆరోగ్యం. ఈ మాత్రంగా వున్నప్పుడే వాడికి పెళ్ళిచేసి ఓ మనవడిని ఎత్తుకుని మరీ చనిపోవాలని మీ అత్త కోరికమ్మా. బావ పెళ్ళికోసం అని అత్త తొందరపడ్డం, వాళ్ళు వస్తున్నారని నేను కాలేజి మానెయ్యడం, ఇదంతా ఏమిటో నాకేం అర్థం కావటంలేదు. అంత అర్థం కాక పోవటానికి ఏముంది కాంతీ. మీ ఇద్దరి చిన్న నాటినించ రాజుకి నీకు వివాహం చెయ్యాలని మీ అత్తా, నేను, అనుకుంటూ వుండే వాళ్ళం. శుభ ముహూర్తాలు, పసుపు కుంకుమ, సాంప్రదాయకంగా ఇచ్చి పుచ్చుకునే వేడుక కోసం ప్రస్తుతం వాళ్లు రావడానికి కారణం.

క్షమించండి పెద్దనాన్న. నా చిన్నతనంలో నా పెళ్లి గురించి మీలో మీరు మాటలు ఇచ్చి పుచ్చుకున్నారని, చదువుకున్న నన్ను, చదువు సంధ్యాలేని ఆ పల్లెటూరి కుసంస్కారికి ఇచ్చి, పెళ్లి పేరిట నా మెడలో వురిత్రాడు వెయ్యడమె అవుతుంది. బావను చేసుకోడం నాకు సుతరాము ఇష్టంలేదు. పొద్ద సమానం పొలాల్లో నానా అవస్థలుపడే ఆ బావతో నాకు పొందు కుదరదు. చదువుతోటే సంస్కారమూను, చదువులేని బావ సంస్కారంలోకూడా అల్పుడే అవుతాడు. బావతో పెళ్లి నాకు ఇష్టంలేదు. వివాహ విషయం ఎవరికి వారు నిండు మనస్సుతో ఆలోచించుకోవాలి. నాకా బోయే జీవిత భాగస్వామిని నేను ఎనాడో నిర్ణయించుకున్నాను. మోహన్ నాతోపాటు చదువుకున్నాడు. నేనంటే ప్రేమ, అనురాగమూను అన్నిటిమించి, విద్యావంతుడు. రూపవంతుడూను.

పిచ్చి తల్లీ! మెరిసేదంతా మేలిమి కాదమ్మా. చదువుకున్నా, సంస్కారహీనులు ఎంతమంది? ఓనామాలుకూడా అబ్బని సంస్కారవంతు లెంతమంది? సంస్కారానికి డిగ్రీలు కొలబద్దలు కావమ్మా, ఆడదాని జీవితం సున్నితమైన లతలాంటిది. తగిన అలంబనం లేక పోతే అది చిగిర్చి పుష్పించే అవకాసమె. అడుగు పోతుంది. పైపై మెరుగులకి భ్రమపడి అంతఃసౌందర్యాన్ని అదమరవడం పొరపాటమ్మ.

మీరు ఎంతచెప్పినా నా నిర్ణయం మారదు. పెదనాన్న, పెళ్ళంటూ చేసుకుంటే మోహన్‌ని చేసుకుంటా. లేకపోతే జీవితాంతం కన్యగానైనా వుంటా కానీ, ఆ పల్లెటూరి బావకి భార్యని కాలేను.

కాంతి నామాటమీద నీకు ఏమాత్రం గౌరవంవున్నా, నే చెప్పబోయే కథవిని, తిరిగి ఆలోచించుకొని నీ నిర్ణయం అప్పుడు తెలియచెప్పు. తొందరపడి ఒక నిర్ణయానికి రాకు తల్లీ. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే మాత్రం లాభం శూన్యం. సరిగ్గా పాతిక సంవత్సరాల క్రితం — జరిగిన యథార్థం:

* * *

ఏమోయ్ రామయ్యా, ధాన్యలక్ష్మి ఈ ఏడాది నిన్ను బాగా కరుణించిందే అంటూ, పలుకరిస్తున్న వాళ్ళందరికి చిరునవ్వుతో సమాధానం ఇస్తూ, బండ్ల పై ధాన్యపు బస్తాలను వేసుకొని ఇల్లు చేరాడు.

అక్కడే ఆగరా, రామయ్యా అంటూ, ధాన్యపు బండ్లకు, రామయ్యకుకూడా వసంతం దిష్టితీసి పారబోసి మరీ లోనికి రానిచ్చింది రామయ్య తల్లి సీతమ్మ. నీ పిచ్చి కానీ నాకూడా దిష్టి వేమిటమ్మా? ఎందుకేమిటిరా పిచ్చి సన్నాసీ! ఒక్కడివే ఈసేరీ అంతాం చూసుకొంటూ ఇంత పంట పండించేవంటే నీ మీదే అందరు కళ్లూను. నా కడుపునే పుట్టిన నీకు-తమ్ముడుకు ఎంత తేడా! పారపట్టడంకూడా చేతకాదు వాడికి. నీకష్టమే తమ్ముడి చదువుకి, చెల్లెలి పెళ్ళికి ఉపయోగపడింది ఇన్నాళ్లు. పొలంలో ఆ ఎడ్లతో జాటు ఎద్దులా కష్టపడి వచ్చిన నీకు సుఖం ఏది? వాడికేం మహారాజు. నువ్వు పంపుతూన్న డబ్బు అందుకుంటూ పట్నంలో చదువు వెలిగిస్తున్నాడు. అలా ఎప్పుడు అనకమ్మా. నాతోపాటు తమ్ముడుకూడా ఇక్కడే వుంటూ నాలాగే పొలం పనులు చేసుకుంటూవుంటే అందులో నీకు ఆనందం ఎక్కడ వుంది? చనిపోయిన నాన్నగారి కోరిక ఏమిటి తీర్చినట్లు అవుతుంది? మనం అందరం ఎన్ని వొడు దుడుకులు పడినా, ఎన్ని కష్టాలుకి, ఎదురీగిన తమ్ముడు చదువు నిరాటంకంగా ఆ పరమేశ్వరుని కృపవల్ల సాగిపోయింది. అసలు విషయం చెప్పడం నేను మరిచే పోయేనురా, మీ మావయ్య ఇప్పుడేవచ్చి వెళ్ళాడు. వచ్చే వైశాఖంలోనే కాంతి పెళ్లి చేసెయ్యాలని మీ మావయ్య అంటున్నాడు. ఇన్నాళ్లు ముందు చెల్లి పెళ్ళి చెయ్యాలని, తర్వాత

అతి తక్కువ ధరలో
అతి ఉత్కృష్టమైనది!!

*

మెర్క్యూరి

పెన్సిల్లు

*

దేశమంతటనూ
ప్రఖ్యాతిచెందిన
స్టేషనర్స్‌వద్ద
* బ్లాక్ లెడ్
మరియు
* కలర్స్‌లలో
లభించును.

*

తయారించువారు

ది. మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ.,
నెం: 3, స్ప్రింగర్స్ వీధి,
మదరాసు-1.

తమ్ముడు చదువు ముందు పూర్తి కావాలని ఆటంకాలు పెట్టావు. నీవు చెప్పిన సాకులుకూడా సమంజసమైనదే కాబట్టి మేము బలవంత పెట్టలేక పోయాం. చెల్లెలి పెళ్లి, తమ్ముడి చదువుకూడా పూర్తి అయ్యేయి. ఈసారి పెళ్ళికి నువ్వు ఏమీ అభ్యంతరం పెట్టొద్దు. మీ చిన్ననాటి నుండి అనుకుంటూన్న అనుబంధం. చిలకాగిరింకల్లా కళ్ళముందు నువ్వు కాంతీ కాపురం చేసుకుంటూ వుంటే చూడాలని ఎంతో ఉబలాటపడ్డాము. నేను, మీ నాన్నగారును. కళ్ళారాచూసి ఆనందించే భాగ్యం, ఆయనకు ఎలాగు లేకపోయింది. మన నట్టింట శ్రీ మహాలక్ష్మి లా కాంతి మసలడం కంటే అదృష్టం ఇంకేమిటి వుంటుందిరా?

మీ కోరిక కాదనే మనః స్తత్వం నా కెప్పుడులేదమ్మ. కాకపోతే బాధ్యతలు తీరకుండా, వివాహం అనే ఊబిలో దిగబడి నా అనే స్వార్థం నాలో కూడా అంకురిస్తుందేమో నన్న భయంచేత, తుదిఘడియల్లో నాన్నగారికి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు, నీమాట, మావయ్యమాట కాదని ఇన్నాళ్ళు వాయిదా వేసాము, నాన్నగారి చల్లని దీవెనలవల్ల, దైవకృపవల్ల, తమ్ముడిని చదివించి, వృద్ధిలోనికి తీసుకురా గలిగేను. ఈ ఇంటి ఆడపడుచు తగిన సంభందం చెయ్యగలిగేను. కాంతి అంటే నాకు ఏమి అయిష్టం లేదు. నీకు నచ్చిన కోడలిని, నాకు భార్యగా నిర్ణయించే అధికారం నీ కెప్పుడూ వుందమ్మ. మీ అందరి ఇష్టమె నా ఇష్టము. నా అంగీకారం మావయ్యకి తెలియచెయ్యి.

చాలా సంతోషంరా రాముడూ! ఇన్నాళ్ళు పెళ్ళి వద్దంటూ నువ్వు మొండి పట్టుదల పట్టి కూర్చుంటే అసలు పెళ్ళే చేసుకోవనుకున్నాను. ఏ వయసులో జరిగే ముచ్చట్లు ఆ వయసులో జరగాలి. మావయ్యకి ఇప్పుడే కబురు పంపించేస్తాను, ముహూర్తాలు పెట్టించెయ్యమని.

రామయ్య బాబూ! మీకేదో వైరూచ్చింది, అంటూ వచ్చిన అప్పన్న దగ్గరనుంచి టెలిగ్రామ్ తీసుకొని, మునసిబుగారింటికి పరుగున వెళ్ళి, అందులో సారాంశం, మునసబుగారు చేత చదివించి తెలుసుకొని ఇంటికి వచ్చాడు. వీధి గుమ్మంలోనే ఆందోళనగా నిలబడ్డ సీతమ్మగారు, ఎక్కడ నుంచిరా రాముడూ నాకేదో భయంగా వుంది,

మరేమి కంగారు లేదమ్మ. చదువు పూర్తి అయిపోయి, పరీక్షలు కూడా అయిపోయేయట. పట్నంనుంచి సుందరం రేపు బండికి వస్తున్నాడుట. స్టేషనుకి రమ్మని వైరిచ్చాడు. నువ్వు సంగతి గ్రహించకుండా పూరికే గాభరా పడిపోయావమ్మ. వైరంటే గాభరా కాక మరేమిటిరా?

ఈపాటిదానికి రెండు రోజులముందుగా ఓ కార్డు ముక్క రాసి పడేస్తే పోలా. మా కాలంలో పైరువచ్చిందంటే రీకాలు మొదలు పెట్టవలసినదే. కానీ ఇలా దగ్గినా, తుమ్మినా వైర్లు ఇచ్చి అందరినీ హడలబెట్టే వారు కాదు .. పోనీలే వాడు కూడా మొంచి సమయానికి వస్తున్నాడు. పెళ్ళి పనులకు నీకు కాస్త తోడుగా వుంటాడు. నీకు పెళ్ళి అంటే వాడికి మాత్రం సంతోషం కాదూ వెర్రికుంక.

కాలిలు నిండిన గర్భవతిలా వున్న ఫ్లాట్ ఫారమ్ ఊళ్ళో నించి వచ్చేవారితో, ఊళ్ళకి వెళే వాళ్ళతో, చంటి పిల్లల ఏడుపులతో, సముదాయించలేక, తల్లులుపడే అవస్థతో, అమ్మకాలవాళ్ల అరుపులతో అంతా కోలాహలంగా వుంది. అలవాటు ప్రకారం మూడవ తరగతి బోగీల వైపు దారితీస్తున్న రామయ్య, తన భుజంపై చెయ్యిపడేసరికి వులిక్కిపడ్డాడు. ఖరీదైన బట్టల్లో, చలువ కళ్ళద్దాలు పెట్టుకొని చిన్న సూట్ కేస్ పట్టుకుని తన ప్రక్క నిలబట్ట తమ్ముడిని ఒకటికి, రెండుమాట్లు తనివితీరా చూసుకొని తృప్తిగా వూపిరి పీల్చుకున్నాడు.

ఊళ్ళోవాళ్ళ సంగతులు, అవీ, ఇవీ, మాట్లాడుకుంటూ ఇల్లు చేరారు. కొసరి కొసరి మరీ తల్లి వడ్డించినవన్నీ తృప్తిగా తిని వాకిట్లో మంచాలు వేసుకొని, చిన్ననాటి కబురు చెప్పుకొంటున్న వాళ్ళదగ్గరికి చక్కబాటు పూర్తి చేసుకొని సీతమ్మగారుకూడా వచ్చి కూర్చుంది. తల్లిద్వారా అన్నయ్య పెళ్ళి సంగతి తెలిసికొని ఎంతో ఆనందించిన సుందరం, పెళ్ళికూతురు శాంతి అని తెలిసి ఎంతో మథనపడ్డాడు. పట్నం నేను చదువుకోసం వెళ్ళకముందు తాను, శాంతీ కలసి నిర్మించుకున్న ఊహా సౌధాలు, తమ ఇద్దరు కలసి కన్న కలలు అన్నీ కల్లలు కాబోతున్నందుకు. క్షణం వరకు హిమాలయాల్లో విహరించిన మనస్సు, ఒక్కసారి అథః పాతాళానికి అణిగి పోయింది. ముత్యంలా స్వచ్ఛంగా మెరిసిపోయే శాంతి తనని తొలి చూపులోనే ఆకట్టుకుంది. శాంతికి కూడా తనంటే అనురాగమేనే. అటువంటి పరిస్థితిలో, ఈ పెళ్ళికి శాంతి ఎందుకు వప్పుకున్నట్టు. శాంతిని కలుసుకొని స్వయంగా ఈ విషయం తేల్చుకోవాలి. కలతపడిన మనస్సుతో కలివిడిగా వుండలేకపోయాడు అందరితో. ప్రయాణపు బడలిక అని సర్ది పుచ్చుకున్నాడు రామయ్య.

మర్నాడు చీకటి పడ్డాక పొలం నించి తిరిగి వస్తున్న రామయ్యకి ఏదో గుసగుసలు వినపడి, ఆ సంభాషణలో తనపేరు కూడా వినబడే సరికి, సభ్యత కాదని తెలిసినా ప్రక్కనున్న పొన్నచెట్టువార దాగి వినసాగాడు.

శాంతీ! అన్నయ్యతో నీ పెళ్ళి అని తెలిసి, నే నసలు నమ్మలేక పోయాను. నే నన్నది నిజం కాదని చెప్పు.

శాంతి! క్షమించు బావా! నిజాన్ని అబద్ధం అని ఎలా చెప్పడం? మనస్సు, మమత లేకుండా, చలనంలేని పాషాణంగానైనా నన్ను భగవంతులు ఎందుకు పుట్టించలేక పోయాడో అని విచారిస్తున్నాను. చిన్ననాటినుండి పెద్దబావతో, నా వివాహం మన పెద్దలందరు కలసి నిర్ణయించేరుట. వయస్సులు పెరిగి మనసులు తెలుసుకొని మన ఇద్దరం ఒకరి సాంగత్యం ఒకరు కోరుకున్నాం. మధ్యంతరంగా చదువు కారణంతో మీరు పట్నం వెళ్ళిపోవడంతో, ఈ విషయం మన ఇద్దరి మధ్యే వుండిపోయింది రహస్యంగా. పెద్దవాళ్ళను ఎదురించే ధైర్యం, చొరవ నాకు లేవు. పెద్దబావ అంటే కేవలం భక్తి, గౌరవం, తప్పిస్తే, ప్రేమ నాకు ఎప్పుడూ లేదు. ఆ భక్తి, గౌరవాలనే, కాలక్రమాన ప్రేమగా మార్చుకోవాలి మరి. నన్ను క్షమించండి బావా. మనస్సు ఒక చోట మనుగడ ఒక చోట, పాపం అని తెలిసినా, వేరే గత్యంతరం లేక తెలిసి పాపం చేస్తున్నాను. ఈ రహస్యం, రహస్యంగానే వుండనీయండి దయచేసి. మీ నుండి కాదు కాదు మీ జీవితంనుండే వేరు అయిన నేను కోరే తుదికోరిక అదే. నన్ను మన్నించండి. సెలవు.

నిండా కప్పుకొని గబగబా పరుగులాంటి నడకతో వెళ్ళిపోతున్న శాంతిని, ఆ తర్వాత తమ్ముడు సుందరాన్ని చూసి, విషయం అవగాహన చేసుకున్నాడు. భగవంతుడు తాను అతిప్రియంగా కోరుకున్న వాటి నన్నిటికి ఎందుకు దూరం చేస్తున్నాడో అని కించిత్తు వాపోయాడు. కాలాతీతం కాకుండానే పరిస్థితులు తెలియడంవల్ల జరగబోయే మంచిపని తన త్యాగంమీద ఆధారపడి వున్నాది. తాను అత్యంత ప్రియంగా ప్రేమించిన శాంతి, తన తమ్ముడు సుఖంగా, వుండాలంటే, తన జీవితాన్ని ప్రేదుగా చేసుకోక తప్పదు. ఇరుపక్షాల పెద్దలకి చెడ్డ అయినా సరె ఏదో మిష పెట్టి, శాంతిని పెళ్ళిచేసుకుందికి ఒప్పుకోకూడదు. మనసివ్వడం నిజమే అయినప్పుడు మన్నించడం ఆ ప్రేమను ఋజావు చేసుకోవడమే అవుతుంది. భగవంతుడు అడుగనే వైకుంఠ పాళీలో చిత్రం వచ్చినట్లు నవ్వుకొనే పావులు ఈ మానవులు, విధాత తన నొసటి మీద ఏమాత్రం సుఖించే యోగం కల్పించేడో, దృఢ నిశ్చయంతో ఇల్లు చేరిన రామయ్యను వీధి గడపలో కూర్చుని పెళ్ళివిషయాలు చర్చించుకుంటున్న తల్లీ, మేనమామ కనిపించే ~ం కర్తవ్యం గుర్తుకి వచ్చి తాను ఆడబోయే నాటకానికి నాంది పలకడానికి తగిన సమయంగా భావించాడు.

సమయానికి వచ్చేవు. నీలాంటి వ్యక్తిని భర్తగా పొందిన మా శాంతి ఎంతో అదృష్టవంతురాలు. అది సరే కానీ మావయ్యా! పెళ్ళి నిశ్చయమై పోయినట్టే మాట్లా

డుతున్నారే. మిగతా విషయాలు కూడా నిర్ణయించుకొని ఒప్పుకోడం జరగొద్దూ.

ఏమిట్రా నువ్వనేది రాముడూ! నాకేం అర్థంకావడం లేదు. అర్థం కావడం లేదు? అర్థం కాకపోవటానికి ఇందులో ఏముంది మావయ్యా, పెళ్ళికొడుక్కి కట్నాలు, కానుకలు అవీ ఇచ్చి పుచ్చుకునే అలవాటు ముందునుంచీ వస్తున్నదేగా.

ఏమిట్రా నువ్వనేది? మావయ్యా దగ్గరనుంచి, కట్నాలు కానుకలు పుచ్చుకుంటావా? అపరంజి బొమ్మలాటి శాంతిని నీపరం చేస్తున్నప్పుడు వేరేకట్నం ఏమిటిరా? నువ్వూరుకో అమ్మా, నీకేమి తెలీదు. కట్నం పేరిట నాకు కొంత సొమ్ము కావాలి. రాముడూ ఇదేం పిదప కాలపు బుద్ధులురా. అసలు నీకు పుట్టిన బుద్ధేనా లేక ఒకరు చెప్పిపెట్టినదా! ఎక్కడో, ఎవరిదో పై సంబంధంలా అర్థికంగా చితికిపోయిన మావయ్య దగ్గర కట్నం కావాలా నీకు? ఛీ నా కడుపున చెడబుట్టావురా! డబ్బుకి ఇంతలా దాసోహం అయిపోయిన నీ వంటి చంచలుడికి, అమాయకురాలైన శాంతిని కట్టపెట్టడం శుద్ధపొరపాటు.

క్షమించండి అమ్మా! నా ప్రవర్తనకి కారణం మీకు తెలిసివుంటే నన్ను మీరింతలా అసహ్యించుకోరు. క్షమార్పణలు, క్షమించడాలు ఇంకేమి అవుసరంలేదు. కన్నతల్లి మాటని కూడ చెవిని పెట్టని నిన్ను నాకొడుకని చెప్పుకుందికే సిగ్గుపడుతున్నాను. ఈ ఇంట్లో ఇంకొక్క క్షణం నువ్వు వుండడానికి వీలులేదు. ఇకపై నాకు ఒక్కడే కొడుకనుకుంటాను. ఈ ముహూర్తానికే శాంతి పెళ్ళి సుందరంతో జరిపిస్తాను.

తన త్యాగం వృథాపోనందుకు సంతోషించి, ఊరి వెలుపల పాటుపడిన దేవాలయంలో తన నివాసం ఏర్పరుచుకున్నాడు, ఎప్పటికైనా నిజం బయటపడక పోదన్న ఉద్దేశంతో.

పెద్దల అంగీకారంతో, నిండు మనస్సుతో, సుందరం అర్ధాంగి అయి, కోటి కోరికలు మలస్సున నింపుకుని, ఉద్యోగరీత్యా సుందరం వెంట పట్నం వచ్చేసిందిశాంతి. సహచర్యంలో ఒకరికి ఒకరు తోడునీడగా వుంటూ, వైవాహిక జీవితంలో కల మాధుర్యంలో ఓలలాడారు. పాలనురుగులాంటి శాంతిరూపం, క్రొత్తలో మనస్సును ఆకర్షించుకున్నప్పటికీ, పట్నపు వాతావరణంలో, ఈ పల్లెటూరి శాంతిని తన భార్యగా, స్నేహితులకి పరిచయం చేయడం రానురాను వెగటనిపించ సాగింది సుందరానికి.

నాగరికత వెర్రితలలు వేసంకాలం, అసభ్యంగా, అర్ధనగ్నంగా, అలంకరించుకొని, సోషలిజమ్ పేరిట ఆడ, మగ, తనవారు, పైవారు అనే వ్యత్యాసం మరచి మసలడం సంఘంలో ఇప్పటి ఫాషన్‌గా మారింది.

♦ ♦ ♦ ♦

ఆఫీసునుంచి వస్తూనే క్లబ్‌లో-పార్టీ వుందని, ఫామిలితో సహా రావలసిందిగా ఆహ్వానించేరని, వేగరం తయారు కమ్మని శాంతికి చెప్పి, తను ముస్తాబు చేసుకోడంలో నిమగ్నుడైపోయాడు. నిండుగా ముస్తాబు అయిన శాంతిని చూసి, ముఖం ముడుచుకొని, అపరసావిత్రిలా వున్నావు, నువ్వు, నీచీర, వేషమూను. ఆకర్షణీయంగా అలంకరించుకోడం కూడా రాని పల్లెటూరి మొద్దువి. పద పద, అలా దేభ్యంలా మొహం పెట్టుకు కూర్చుందికి టైము లేదు. అనుకోని సంఘటనకి కళ్ళనీళ్ళ పర్యంతరమే అయింది శాంతికి. కలతపడిన మనస్సులో, సుందరంతోపాటు కారువైపు కదిలింది.

కారు దిగేసరికి, బిలబిల మంటూ, చుట్టూచేరినవాళ్ళని చూస్తూ చితరపోయింది శాంతి. హల్లో సుందరం! ఏమిటి ఇంత ఆలస్యం చేసారు. మీకోసం మేమంతా వెయిట్ చేస్తున్నాం, అంటూ సుందరంతో కరాచలనం చేసి, తనకు కూడా చెయ్యి అందించబోయేసరికి, శాంతి తడబడి నమస్కార సూచకంగా రెండుచేతులు జోడించేసరికి, వచ్చేనవ్వును అపుకుంటూ, స్నేహితులంతా కదిలిపోయేసరికి, తల కొట్టేసినంత పనే అయింది, స్నేహితుల మధ్య సుందరానికి. మ్రింగేసినట్లుగా శాంతి వైపు ఒకసారి చూసి, లోపలికి దారితీసాడు. ఇంకా ఇల్లు చేరే లోపల ఎన్ని అనర్థాలు జరుగుతాయో అనుకుంటూ భర్తని అనుసరించింది శాంతి.

సుందరంతో కలసి పార్టీకి క్లబ్బుకు రావడం, అదే మొదటిసారి. పానీయాల మత్తులో, సభ్యత, సంస్కారం, సాంప్రదాయం, మరచి, పరపురుషులతో చేతులు కలిపి ఆడే పాడే ఆ మనుష్యులమధ్య ఉండటానికి, వెగటు పుట్ట సాగింది శాంతికి.

హల్లో సుందరీ! ఏమిటి ఇంత ఆలస్యం, ఎంతసేపు నించి మీకోసం కాచుకు కూర్చున్నానో మీకు తెలుసా? కంపెనీ లేక బోర్ కొడుతోంది నాకు, అంటూ వారి దగ్గరగా వచ్చింది రోజీ. ప్రక్కన తానువున్న సంగతి కూడా గమనించినట్లు ఆమె అలా చనువుగా తన భర్తతో మాట్లాడేస్తూవుంటే, ఏదోలా అనిపించింది శాంతికి. శరీరం కనపడేలా, అతి పల్చని దుస్తులు వేసుకొని, వెర్రి మొర్రి ఫాషన్లు చేసుకున్న ఆమెనుచూసి సిగ్గుపడి తాను నిండుగా కప్పుకునేసరికి, ఆమె పగలబడి నవ్వి, పూర్ సుందర్! నిన్ను చూస్తే నాకు జాలి వేస్తున్నది. అమ్మమ్మలా వుండే

మిటి మీ ఆవిడ. బొత్తిగా పాతచింతకాయ పచ్చడిలా ఆ ముస్తాబు ఏమిటి? నువ్వే నామాట్చ ఆమెను అవేటు రేటుగా తస్తా, గుడ్ బై అంటూ అక్కడనుంచి వయ్యారంగా కదిలిపోయింది.

మిస్ రోజీ మాటలు అగ్నిలో [illegible] పోసినట్లు, అసలే మండిపడుతూన్న సుందరాన్ని మరింత రగుల్కొలిపేయి. పద ఇంటికి పోదాం పెళ్ళికి వెళ్తు పిల్లిని చంకన పెట్టుకు వెళ్ళినట్లు, ఏదో వాళ్లు పిలిచినంత మాత్రాన, నీ సంగతి తెలిసీ కూడా నీలాంటి పల్లెటూరి బైతుని వెంటపెట్టు రావడం నాదే తప్పు. విసురుగా ఇల్లుచేరిన తర్వాత సుందరం కోపం మరీ తీరాస్తాయి నందుకుంది. ఛీ ఛీ! నా ఫ్రెండ్స్ అందరిలోని నన్ను తలెత్తుకోకుండా చేసావు. అతనితో ఒక మాటు చెయ్యి కలిపినంతమాత్రాన, నీ పాతివ్రత్యం ఏమిటి మైలపడి పోతుంది? అక్కడవున్న నీలాంటి సాటిస్త్రీలిని చూసావా? వన్నెల విసనకఱ్ఱల మాదిరిగ ఎంత అందంగా వున్నారో. వాళ్ళని చూసైనా ఇకపై కొంచం నేర్చుకో, నలుగురిలో ఎలా మెలగడమో. ఉక్రోషం, వుపొంగి వుండబట్టలేక పోయింది శాంతి. వన్నెల విసనకర్రలు కాదు. సీతాకోక చిలుకలనండి. ఉపమానం సరిగ్గా సరిపోతుంది. తన రంగులను చూసి మిడిసిపడే సీతాకోక దాని పూర్వజన్మ ఎవరికి తెలియనిది. అసహ్యకరమైన గొంగళి పురుగునుంచేకదా అది జన్మించింది. స్వతసిద్ధమైన ఆనందం,ఆకర్షణ ఒక్కరికి రాదు. చటప్! మాటకిమాట బదులు చెప్పటానికి మాత్రం వున్నాయి తెలివితేటలు. నలుగురిలో భర్త పరువు నిలబెట్టడానికి మాత్రం వుపకరించవు. క్షమించండి. పరువు అంటూ వుంటె అది పోయేది కాదు. ఒకరు ఇచ్చినంత మాత్రాన వచ్చేదికాదు. డబ్బు నస్తే అంగట్లో అందుని చాటులో వున్న వస్తువా కాదు. పల్లెటూరి మొద్దుగుద్దీగా ప్రేమించి పెళ్ళిచేసుకోవడం నాదే తప్పు. కూపస్థ మండూకంలా, నాలుగు గోడలమధ్య మసలిన నీకు ఏం తెలుస్తుంది? బాహ్యప్రపంచం, దాని సౌందర్యం మూసు. జన్మలో నిన్ను ఇంకెక్కడికీ వెంట తీసుకెళ్ళకుండా బాగా బుద్ధివచ్చేటట్టు చేసావు. ఈ ఇంట్లో వుండడంకన్నా వేరే నరకం ఇంకోటి లేదు. అడ్డం వచ్చిన శాంతిని విసురుగా తోసేసి బయటకు పోయాడు. సుందరం మూర్ఖప్రవర్తనకి మెట్లపై పడిన శాంతి తలకు గాయం పడింది.

* * * *

అభిమానం, అనురాగం, ఆదరణ, మనస్సున నిండిన పెద్దకానుకు, చదువులేని కారణంగా, భర్తగా స్వీకరించటానికి మనస్సు ఒప్పుకోలేక పోయింది. విద్యావంతుడు, సంస్కారవంతుడు అని కోరికోరి, ప్రేమించి పెళ్ళిచేసుకున్న చిన్న బావ ఎంత కుసంస్కారి. మేడి పండంలాంటి అతని పై పై వేషం చూసి తాను భ్రమపడి పోయింది.

ఆనాటి నుంచి ఏ అర్ధరాత్రో తప్పత్రాగి ఇల్లుచేరే సుందరాన్ని చూస్తూవుంటే, శాంతికి భయంతోపాటు, తన సంసారం ఎప్పటికైనా కుదుట పడుతుందా అని అనిపించేది. గర్భంతో వున్నప్పుడు ఏ స్త్రీ అయినా, సరదాగా, సంతోషంగా, చీకు చింతా లేకుండా వుండా అంటారు. కానీ శాంతికి అది కరువే అయింది. గర్భంలో కదలాడుతున్న పసిప్రాణం కాళ్ళకి బంధాలు వెయ్యకపోతే ఎంతటి సాహసమైనా చేసి వుండేదే!

సాంప్రదాయకంగా తొలి చూలు ప్రసవానికి తీసుకు వెళ్ళడానికి వచ్చిన తండ్రిని చూచి బావురుమంది. కపటం ఎరుగని ఆ ఆమాయకుడు, భర్తను వదలి వుండవలసి వచ్చినందుకు కూతురు బాధ పడుతోందనుకున్నాడు. పిచ్చి తల్లీ! ఎందుకమ్మా ఈ విచారం? మూడు నెలల్లో పండంటి పాపాయితో మళ్ళీ నీ ఇంటికి నువ్వు తిరిగి వచ్చేస్తావు.

భర్తకి చెప్పటానికి అతనిగదిలోకి వెళ్ళేసరికి, భర్తకు బదులు ఒక ఉత్తరం పూరుచేరు లేకుండా కనపడేసరికి ఆందోళనగా చదవసాగింది: ఇకపై తనతో సంసారం చెయ్యడం ఇష్టం లేనట్లు, తన దగ్గరే పనిచేస్తున్న రోజీని తాను పెళ్లిచేసుకుందికి నిర్ణయించుకున్నట్లు, తనకతోచిన డబ్బు, చట్టరీత్యా మనోవృత్తికై, పంపుతానని, ఇకపై తాను ఆ ఇంటికి వచ్చే అవుసరం లేదని ఆ వుత్తరంలోని సారాంశం.

తన కాళ్ళక్రింద భూమి బ్రద్దలై పోయినట్లు, ఏ అదః పంతాళానికో తాను కృంగిపోతున్నట్లు, భావించి స్పృహ కోల్పోయి, అక్కడే అచేతనంగా కూలబడి పోయింది.

ఎంతకీ శాంతి రాకపోయేసరికి, గదిలోకివచ్చిన తండ్రి అచేతనంగా పడివున్న శాంతిని,శాంతిచేతిలోని వుత్తరం చూసి నిశ్చేష్టుడయ్యాడు. ఇన్నాళ్ళు పట్నంలో తన బిడ్డ హాయిగా వుందనే భావిస్తున్నాడు.

బిడ్డ తల్లి కాబోతూవుంటె, కూతురు అల్లుడు అన్యోన్యంగా వున్నారనుకున్న తెలివితక్కువ తనానికి నొచ్చుకున్నాడు. ఏ నిమిషాన్నో మనస్సులో ఉద్భవించిన కోరికని చల్లార్చుకుందికి, పశువులా అంగుబాటులో వున్న భార్యని, అధికారంతో అనుభవించడంవల్ల, ఆమె గర్భం దాల్చినంతమాత్రాన వారిది అనుకూల దాంపత్యం అనుకోవడం శుద్ధపొరపాటు.

తొలిచూలు ప్రసవానికి, బిడ్డని సరదాగా తీసుకెళ్ళాలనుకుంటే విధి వక్రించింది. కలతపడిన మనస్సుతో పుట్టిల్లు చేరిన శాంతి ఆరోగ్యం నానాటికీ క్షీణించ

సాగింది. శాంతి పరిస్థితి తెలుసుకున్న రామయ్య అందరి కన్నా ఎక్కువ మథనపడ్డాడు. రామయ్య నీతి, నిజాయితీకి త్యాగ గుణానికి జోహారులర్పించారు, రామయ్య తల్లి, ఇత్యాదులు. శాంతి శాపురం ఎలాగైన తిరిగి నిలబెట్టాలి సుందరానికి తగిన రీతిగ బుద్ధి చెప్పాలనుకున్నాడు. అన్నిటికన్నా ముఖ్యంగా ముందు శాంతి ఆరోగ్యం ముఖ్యం. పట్నంలో నర్సింగ్ హోమ్‌లో చేర్పించేరు. ఎంత ధనవ్యయం అయినప్పటికీ, శాంతి బిడ్డతో సహా ఈ గండం గడచి క్షేమంగా వుండాలనే అందరి తాప్రయమూను.

ప్రసవవేదన పడుతోన్న శాంతికి, బ్రతికి బాగుపడేది ఏమీ లేదు కనుక, తన భర్తని మరో స్త్రీ పంచుకోడం చూస్తూ సహించలేక, ఈ పురిటిలో చనిపోవడమే మంచిదనుకుంది.

సహజమైన కాన్పు జరగక పోయేసరికి ఆపరేషన్ చేసి తల్లి నుండి బిడ్డను వేరుచేసారు. పసిపాప ఏడ్పుతో బయట ఆతృతగా వేచియున్న, రామయ్య, ఇత్యాదులు సంతోషంతో వుప్పొంగి పోయారు.

ప్రక్కలో కళ్లు కూడా తెరువని పాపాయిని ఒక్కసారి తృప్తిగా చూసుకుంది. తల్లిని పొడిచిపట్టుకుని, కల్ల కపటం ఎరుగని పసిపాప ప్రశాంతంగా నిద్రిస్తోంది.

తన చుట్టూ చేరిన అందర్నీ ఒకమారు నిశితంగా చూసి బావా! పై పెరుగులకు భ్రమపడి మట్టిలోవున్న మాణిక్యాన్ని గుర్తించలేక పోయాను. అందమైన గులాబీని అందుకుందామనే అనుకున్నాను కానీ, దానిచుట్టూ వున్న ముళ్లు గుచ్చుకుంటాయని గుర్తించలేక పోయాను. నా వైవాహిక జీవిత కలశంలో ఏ విషబిందువు చిందరాదని, నా ఆనంద చంద్రుని ఏ కారు మేఘాలు కమ్మకూడదని ఆశించాను. నా ఆశలన్నీ అడి ఆశలే అయ్యాయి, భర్త ఆదరణ కోల్పోయిన భార్య బ్రతికి వుండడం వ్యర్థం, గడచిన జీవితాన్ని నెమరు వేసుకుంటూ ఆ జ్ఞాపకాలతో ప్రమోదుగా జీవించలేను. నా బిడ్డకు మాత్రం, తనతల్లి జీవితరహస్యం తెలియకుండా పెంచు బావా. ఈ పసికందు బాధ్యత నీకప్పగిస్తున్నాను. నా జ్ఞాపకంగా ఈ పాపని పెంచి పెద్ద దాన్ని చేసి, రాజుతో దానికి వివాహం చెయ్యండి. ఇది నా కోరికగా అప్పుడు దానికి తెలియచెప్పండి అన్యం, పుణ్యం ఎరుగని నా చిట్టి తల్లిని నీకే అప్పగిస్తున్నాను. దాన్ని సంస్కారవతిగా తీర్చి దిద్దే బాధ్యత నీదీ బావా, వె...ళ...వ్.

* * *

మానవులకు సాధ్యం కాని ఎక్కడకో సుదూర తీరాలకు తనవాళ్ళందరిని విడచి పయనించింది శాంతి ప్రాణం,

పాపం! పెద్దనాన్న, ఇప్పుడా రామయ్య గారు ఎక్కడున్నారు? ఆ పాపాయి క్షేమంగా వున్నాదా? ఎంత విషాధగాథ! ఆ పాపాయి తండ్రి జాడ ఏమైనా తెలిసిందా?

ఆగమ్మా అగు అన్నీ చెప్తాను. శాంతి మరణానంతరం సుందరం కోసం వాకబు చేయగా, ప్రియురాలితో విహార యాత్రకని కారులో బయలుదేరి, ప్రమాదానికి లోనై వెంటనే అక్కడికక్కడే చనిపోయారుట ఇద్దరూను.

పాపం, పుట్టడంతోనే తల్లికి, తండ్రికి దూరం అయిపోయిన ఆ పసిపాప ఇప్పుడెక్కడ, ఎలా వున్నాది, త్వరగా చెప్పు పెద్దనాన్న?

ఇంతవరకు వచ్చేక ఇంకా రహస్యం ఎందుకమ్మా అగ్ని పర్వతం ఎప్పటికో ఒకప్పటికి బ్రద్దలవ్వక పోతుందా? ఇంకా ఉపేక్షించవలసిన పనిలేదమ్మ.

ఆ రామయ్యే నీ పెద్దనాన్న దశరథ రామయ్య తల్లీ! మరి ఆ చిన్నారిపాపే, ఈనాటి శాంతి. ఏమిటి పెద్దనాన్న! నువ్వు చెప్తున్నది నిజమేనా? నా తల్లి జీవితం ఇంత విషాదభరితమైనదా? అవునమ్మా బ్రతికినన్నాళ్ళు అష్టకష్టాలు బడ్డాది. చనిపోయి నీతల్లి సుఖించింది అమ్మా, కసికందుగా నా చేతిలో పడ్డనీకు నీ తల్లి పేరే పెట్టి, ఆమెకు మారుగ చూసుకొని ఇంత దాన్నిగ చేసేను. ఈ కథ విన్నాక నీ నిర్ణయం ఏమైనా మారివుంటే చెప్పమ్మా! తప్పకుండా నీ యిష్టప్రకారమే జరిపిస్తాను. ఈముసలి కాలంలో నీ సంతోషం కంటే నే కోరేది ఏముంటుందమ్మా.

నన్ను క్షమించండి పెద్ద నాన్న మా అమ్మ అభాగ్యపు జీవితం నాకొక గుణపాఠం. నాకే కాదు, ప్రతి స్త్రీకి ఇది ఒక పాఠం. బావతో నా పెళ్ళి నిశ్చయం చెయ్యండి. మనః పూర్తిగ నేనీ నిర్ణయానికి వచ్చాను. నన్ను ఆశీర్వదించండి పెద్దనాన్న అంటూ కాళ్ళమీద పడిన శాంతిని లేవదీసి, ఆప్యాయంగా అక్కున చేర్చుకొని, సున్నితంగా ఆమె తల నిమురుతూ మనస్సులోనే, ఆమెను దీర్ఘ సుమంగళిగా ఆశీర్వదించాడు.

---

'కథాంజలి'లో వెలువడే కథలన్నీ కేవలము కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు, రచయితల రచనలకు ఏమాత్రమూ మేము బాధ్యులము కాదు. —సంపాదకుడు